సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 4 : ఎవరికి ఎన్ని ఆస్తులున్నా సొంత గ్రామానికి సేవ చేయాలని శినం శెట్టి రాజమ్మ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. సోమవారం మండలంలోని పోచ్చన్నపేటకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి వైకుంఠ రథాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా చనిపోతే పార్థివదేహాన్ని శ్మశానవాటికకు తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యాదగిరి, రాజు, మేఘమాల, కరుణ, మాజీ సర్పంచ్ గట్టు మంజుల మల్లేశం, మాజీ ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య, నాయకులు మల్లయ్య, వెంకటయ్య, రవీందర్ రెడ్డి, శ్రీధర్, శివరాములు, మదన్, బాలచందర్, మల్లేశం పాల్గొన్నారు.

వైకుంఠ రథం అందిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

ఎక్స్‌ప్రెస్ బస్సులు రఘునాథపల్లి బస్టాండ్‌లో ఆపాలి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 9: హనుమకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులను మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఆపాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాగ కైలాసం కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రఘునాథపల్లి మీదుగా ఉప్పల్‌కు వెళ్లేఎక్స్‌ప్రెస్ సర్వీసులను మండల కేంద్రంలో హైవేపై నిలుపుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందికి గురవుతున్నారని ఆయన వివరించారు. కొంతకాలంగా ఎక్స్‌ప్రెస్ బస్సులు బస్టాండ్‌కు రాకుండా నేరుగా వెళ్తున్నాయని పేర్కొన్నారు. దీంతో డ్యూటీలకు వెళ్లే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు ఇబ్బందిపడుతున్నారని కైలాసం పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి ఎక్స్‌ప్రెస్ బస్సులను బస్టాండ్‌కు వచ్చేలా చూడాలని కోరారు.

దివ్యాంగుల జిల్లా కమిటీకి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 9 : రాష్ట్ర వికలాంగుల హక్కుల నియమావళి 2018, వికలాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 10 (1), (2) ప్రకారం జిల్లా దివ్యాంగుల కమిటీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి జయంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు రకాల వైకల్యం కలిగిన వారిలో ఒక్కో వర్గానికి ఒకరు చొప్పున కమిటీని ఎంపిక చేస్తామని ఆమె పేర్కొన్నారు. వివిధ రంగాల్లో అనుభవం కలిగిన ఐదుగురు సభ్యుల్లో మహిళతో పాటు ఎస్సీ, ఎస్టీల నుంచి ఒక్కొక్కరిని నియమిస్తామన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అప్పగింత

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 9 : సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు బాధితులకు సోమవారం స్థానిక అర్బన్ పీఎస్‌లో సీఐ దామోదర్‌రెడ్డి వాటిని అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సెల్ ఫోన్ ఐఎంఈఐ నంబర్ సహాయంతో సీఈఐఆర్ పద్ధతిలో టెక్నికల్ టీమ్ సభ్యులు పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించినట్లు తెలిపారు. సెల్ ఫోన్ మిస్సింగ్ అయిన బాధితులు వెంటనే సమీపంలోని మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అందిస్తున్న అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా నా క్లయింటు M/s Shriram Finance Ltd. Thirumalagiri Branch వారు ఇచ్చిన భోగోట్టి ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్టరు తనఖా చేయించుకొని శ్రీ/శ్రీమతి ముదురుకోల మమత భర్త: దేవేందర్ గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు కావున సదరు వ్యవహారముకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంటు కోర్టు వివాదము తదితర అభ్యంతరములు ఉన్నయెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

గ్రామము: కొడకండ్ల, గ్రామపంచాయితి: కొడకండ్ల, ఇంటి నెంబరు. 1-91 కు చెందిన విస్తీర్ణం.371.03 చ.గ.లు, సరియగు చ.మీ.లు 310.18 ఖాళీ స్థలంలో రేకుల ఇల్లు నిర్మిత ప్రదేశం 718.75 చ.అ.లు ప్లాను జతపరుచనైనది. హద్దులు: తూర్పు: సి.సి.రోడ్డు మరియు ఇతరుల ఇల్లు, పడమర: గౌతమ్ అయ్యగారు గారి ఇల్లు, ఉత్తరం: వి.విజయ్ కుమార్ రెడ్డి మరియు ఇతరుల భూమి, దక్షిణం: ఆవుల ముత్తయ్య గారి ఖాళీ స్థలం.

హద్దులుగా గల రేకుల ఇల్లు మరియు ఖాళీ స్థలం గ్రామము మరియు గ్రామ పంచాయితి కొడకండ్ల, రెవెన్యూ మండలం కొడకండ్ల, జనగాం జిల్లా, మరియు జిల్లా ప్రజాపరిషత్తు, కొడకండ్ల సబు రిజిస్ట్రారు, వరంగల్ జిల్లా రిజిస్ట్రారు గారి అధికార పరిధిలో ఉన్నది.

Sd/- NALLELLA SURENDER, ADVOCATE,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

రేపు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 9 : జనగామ పట్టణంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో బుధవారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది వెంకట నారాయణ గౌడ్, గంగిశెట్టి మనోజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 14, 16, 18, 20 ఏళ్ల బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19, 20 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి 10వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.
వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony Near Kamineni Hospital, LB Nagar Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జనగామలో నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ రమ

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాజీ ఎమ్మెల్యే రాజయ్య..

జఫర్‌గఢ్‌లో కాళోజీ చిత్రపటానికి నివాళులు

ధిక్కార స్వరానికి ప్రతిరూపం కాళోజీ

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల్లో వక్తలు

జనగామ చౌరస్తా/బచ్చన్నపేట/దేవరుప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/పాలకుర్తి/కొడకండ్ల, సెప్టెంబర్ 9 : ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి సమాజానికి తన అక్షరాలతో చైతన్యపర్చి పోరాటాన్ని కొనసాగించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావును స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు కోరారు. కాళోజీ జయంతి వేడుకలను సోమవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని 11వ వార్డు గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో కాళోజీ విగ్రహానికి స్థానిక వార్డు కౌన్సిలర్ పాక రమ ఆధ్వర్యంలో కవులు, కళాకారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నీల యాదగిరి, అజ్మీరా స్వామి నాయక్, రాజు, శరత్ చంద్ర, ఉమేశ్, శివ, కిట్టు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, శ్రీనివాసరావు, కృష్ణ, ఆగయ్య, భాస్కర్, మర్రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు. బచ్చన్నపేట మం డల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్, మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ షబ్బీర్ హైమద్, నాయకులు ఎండీ కౌసర్, బొమ్మెన సందీప్‌గౌడ్, బొడిగం గోవర్ధన్ రెడ్డి, తప్పెట్ల వినోద్‌కుమార్ పాల్గొన్నారు. దేవరుప్పులలోని సాయిప్రశాంతి విద్యానికేతన్‌లో కాళోజీ చిత్రపటానికి పాఠశాల కరెస్పాండెంట్ తోటకూర పాండు కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తెలుగు వర్ణమాల మొదటి రెండక్షరాలు అ, ఆ రూపంలో కూర్చుని తెలుగు భాషపై తమ మక్కువను చాటారు. పాండు కృష్ణ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ ధిక్కారస్వరం తెలంగాణ బాణీని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజయ్య మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో ఉద్యమ నేత కేసీఆర్ కాళోజీ జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించారని గుర్తు చేశారు. తాను డిప్యూటీ సీఎంగా ఉన్నప్పుడు వరంగల్‌కు కాళోజీ హెల్త్ యూనివర్సిటీని తీసుకొచ్చానని తెలిపారు. మహాకవులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. చాగల్లు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థి సింగపురం చైతన్య కాళోజి వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం అంజిరెడ్డి, ఉపాధ్యాయురాలు లలితకుమారి, మాజీ ఎంపీపీ రవి, మాజీ సర్పంచ్ సురేశ్, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిరంజీవి, ఒగ్గు రాజు, చిట్టిబాబు, గాదె రాజు పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలం తిడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాళోజీ జయంతిని నిర్వహించారు. హెచ్‌ఎం శ్రీకాంత్, ఉపాధ్యాయులు కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మోడల్ స్కూల్‌లో కల్చరల్ కోఆర్డినేటర్, తెలుగు విభాగం అధ్యక్షులు మహేందర్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి జానీనాయక్, ఉపాధ్యాయులు కందగట్ల గణేశ్, రాజు, వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, మనోజ్, మూర్తి, పావని, సంధ్య, జ్యోత్స్న పాల్గొన్నారు. తిడుగు పాఠశాలలో జెట్టి రవి కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. కొడకండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శాగంటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రజాకవి కాళోజీకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ బీ జాంబ, శ్రీనివాస్‌రావు, మాలి అశోక్, రవి కుమార్, సూర్యప్రకాశ్‌రావు, యాదయ్య, రాజు, మమత, ఐలయ్య పాల్గొన్నారు.

దేవరుప్పుల పాఠశాలలో తెలుగు అక్షరాల రూపంలో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

బమ్మెరలో నివాళులర్పిస్తున్న సాహితీవేత్తలు

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

'ప్రజావాణి' అర్జీల స్వీకరణలో కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 9 : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి'లో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి 49 మంది అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జనగామ పట్టణంలోని 3వ వార్డు పరిధిలోని గార్లకుంట చెరువు బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని కౌన్సిలర్ పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు ఆధ్వర్యంలో వార్డు అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎగువనున్న రంగప్ప చెరువు నుంచి వరద నీరు జనావాసాల్లోకి ప్రవహించి 3వ వార్డు జలమయం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి మండలం వావిలాలకు చెందిన పలు ప్రజా సంఘాల నాయకులు ఇటీవల ఆర్టీసీ బస్సును లారీ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాతోపాటు డబుల్ బెడ్రూం ఇల్లు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. చిల్పూరు మండలం నష్కల్‌కు చెందిన రైతు ఒల్లెపు ఎల్లయ్య తన పట్టాదారు పాస్ పుస్తకంలో సర్వే నంబర్ 246/1లో ఉండాల్సిన 36 గుంటల భూమికి బదులు 15 గుంటలు మాత్రమే చూపెడుతున్నదని తెలిపి అర్జీ సమర్పించారు. నర్మెట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్)ను జిల్లా కేంద్రం నుంచి సిద్దిపేట జిల్లా పరిధిలోని చేర్యాలకు తరలించిన పాఠశాలను తిరిగి జిల్లాకు రప్పించాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు గట్టగల్ల సురేశ్, ఆడెపు రాంనర్సయ్య కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. బచ్చన్నపేటకు చెందిన చెరుకూరి శ్రీనివాస్ తన భూమి పట్టా మార్పిడి కోసం కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. నర్మెట మండలం బొమ్మకూరుకు చెందిన మాలోత్ మచ్చేందర్ తనకు సర్వే నంబర్ 106లో వారసత్వంగా చెందాల్సిన భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలని అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో సరిత, డీఆర్డీవో వసంత, సీపీవో శ్రీనివాస్, డీఈవో రాము, డీపీవో స్వరూప, డీసీఎస్‌వో సరస్వతి, డీడబ్ల్యువో జయంతి, డీఏవో రామారావు నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పాలకుర్తి మండలం బమ్మెరలోని పోతన గ్రంథాలయంలో కాళోజీ జయంతి వేడుకలను సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, కార్యదర్శులు దేవసాని ఉపేందర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భార్గవ్‌గౌడ్, జగదీశ్, రాకేశ్, వినయ్ పాల్గొన్నారు.

దరకాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

12న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 9 : జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 12న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం మల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని ఫ్లిఫ్‌కార్ట్, జ్యోతి ఎంటర్ ప్రైజెస్, భారత్ ఫినాన్షియల్ ఇంక్లూషన్ లిమిటెడ్ సంస్థలో డెలివరి ఎగ్జిక్యూటివ్, వాటర్ ప్యూరిఫైర్ టెక్నీషియన్ ఉద్యోగాల కోసం నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిగ్రీ చదివి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలని తెలిపారు.

అంబేద్కర్ సంఘం కమిటీ ఎన్నిక

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 9 : మండలంలోని రాఘవాపూర్‌లో అంబేద్కర్ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సింగపురం జగన్, అధ్యక్షుడిగా గుర్రపు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా సింగపురం రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా సింగపురం స్వామి, కార్యదర్శిగా గాదెపాక కుమార్, కోశాధికారిగా ఎడెల్లి ఐలయ్య, ప్రచార కార్యదర్శులుగా మేడ సలీం, మారపాక రాజును ఎన్నుకున్నారు.

తిమ్మంపేట శివారులోని ప్రధాన రహదారిపై బురదలో వెళ్తున్న వాహనాలు

గుంతల రహదారితో వాహనదారుల బెంబేలు

ప్రమాదకరంగా తిమ్మంపేట శివారు రోడ్డు

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 9 : స్టేషన్‌ఘన్‌పూర్–జఫర్‌గఢ్ రూట్‌లో మండలంలోని తిమ్మంపేట, ఏబీ తండా శివారులోని ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై మట్టి కొట్టుకుపోయి పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఇందులో వర్షపు నీరు నిలిచి మోకాలు లోతు బురద ఏర్పడడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆటోలు, ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నారు. జఫర్‌గఢ్–స్టేషన్ ఘన్‌పూర్ రూట్‌లో నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. ఉప్పుగల్లు రిజర్వాయర్ నుంచి పాలకుర్తి రిజర్వాయర్‌కు సాగు నీటి తరలింపునకు కొన్ని నెలల క్రితం రహదారిపై కాల్వను తవ్వారు. దీనిపై కల్వర్టుతోపాటు బ్రిడ్జి నిర్మించారు. అయితే సంబంధిత కాంట్రాక్టర్ బ్రిడ్జిపై నుంచి వాహనాలు వెళ్లేందుకు ప్రధాన రహదారిని బాగు చేయకపోవడంతో వాహనదారులకు కష్టాలు మొదలయ్యాయి. ప్రధాన రహదారిని సీసీతో లేదా బీటీతో వేస్తే రోడ్డు పటిష్టంగా ఉండేది. ఇందుకు విరుద్ధంగా వ్యవహరించడంతో రహదారిపై పలుచోట్ల గుంతలు ఏర్పడి అందులో వర్షపు నిలిచి మోకాలు లోతు బురదమయమైంది. దీంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

మైదాన ప్రాంత గిరిజనులకు మినీ ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

సేవాలాల్ సేన వార్షికోత్సవ వేడుకల్లో గిరిజన నేతలు

నర్మెట మండల కేంద్రం, పాలకుర్తిలో జరిగిన సేవాలాల్ వేడుకల్లో గిరిజన నాయకులు

నర్మెట, సెప్టెంబర్ 9: సేవాలాల్ సేన పదో వార్షికోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు ఇప్పలగడ్డ గ్రామ పంచాయతీ పరిధి రత్న తండాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ రావ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవాలాల్‌సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేశ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్ మాట్లాడుతూ తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించాలన్నారు. మైదాన ప్రాంత గిరిజనులకు ప్రత్యేక మినీ ఐటీడీఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ధరావత్ రాజు, ఘడ్ రమేశ్, సుమన్, అశోక్, ప్రవీణ్, కాల్‌రాం, మంగీయ, రాజు, ప్రవీణ్, సక్ర, చందర్, లాచిరాం, సురేశ్, వెంకటేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండలంలోని ధరావత్ తండాలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్‌నాయక్ వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మైదాన ప్రాంత గిరిజనుల అభ్యున్నతికి ప్రత్యేకంగా మినీ ఐటీడీఏలను ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు కున్సోత్ బిక్కూనాయక్, దివ్యాంగుల హ క్కుల పోరాట సమితి జిల్లా ప్రధా న కార్యదర్శి ధరావత్ స్వామినాయక్, మాజీ సర్పంచ్ గేమానాయక్, వివిధ పార్టీల నాయకులు రవీందర్‌నాయక్, వాంకుడోత్ దే వానాయక్, మూఢ అన్వేష్, శ్రీనివాస్, దేవా, బిక్యానాయక్, బిచ్యా, అమర్‌సింగ్, లక్ష్మణ్, శ్రీను, రాము, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ధరావత్ తండాలోని వేడుకల్లో నాయకులు

పాలకుర్తిలో..

పాలకుర్తి : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సేవాలాల్‌సేన జిల్లా అధికార ప్రతినిధి కునుసోత్ ప్రవీణ్‌నాయక్ కోరారు. మండలంలోని శాతాపురం, నారాబోయినగూడెం, నల్లిగాని తండాలో సంఘం మండల అధ్యక్షుడు భూక్యా కిషన్‌నాయక్, ఉపాధ్యక్షుడు బానోత్ శ్యామ్‌నాయక్‌తో కలిసి జెండాలను ఆయన ఆవిష్కరించారు. నామినేటెడ్ పదవుల్లో గిరిజనులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ సోమన్న, భూక్యా సుమన్, నరేశ్, భాస్కర్, మంగ్యా, హుస్సేన్, మజీద్, సతీశ్, శ్రీధ ర్, భాష, జన్య, నరసింహ పాల్గొన్నారు.

గణపతి నవరాత్రి వేడుకలకు హాజరైన ఎర్రబెల్లి

దేవరుప్పుల, సెప్టెంబర్ 9: మండలంలో కొనసాగుతున్న గణపతి నవరాత్రి వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ ప్రాంతంలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అంతకు ముందు గణపతి విగ్రహం వద్ద పూజలు చేశారు. ఇదిలా ఉండగా కడవెండి మాజీ సర్పంచ్ ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించారు. దేవునిగుట్టతండాలో బీఆర్‌ఎస్ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా పరామర్శించారు. ఎర్రబెల్లి వెంట జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, ధరావత్ రాంసింగ్, కారుపోతుల భిక్షపతి,ఏల సుందర్, జోగు సోమనర్సయ్య, చింత రవి, వంగ అర్జున్, నవీన్‌నాయక్, అనంతోజు కృష్ణమూర్తి,జేరిపోతుల సాయిలు, గండిపల్లి యాకయ్య, తోటకూరి ధశరథ, ఆలకుంట్ల యాదగిరి,రాంచందర్, బాసిపాక అబ్బయ్య తోటకూరి కిష్టయ్య, గౌడిశాల మల్లేశ్,తీగల సత్తయ్య, చిలుపురం సోమయ్య, సందీప్, చిరంజీవి,బిళ్ల యాదవరెడ్డి, అంబాల యాకన్న పాల్గొన్నారు.

దేవరుప్పులలో అన్నదానం చేస్తున్న ఎర్రబెల్లి

కలెక్టర్‌ను కలిసిన దివ్యాంగ క్రీడాకారిణి

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 9 : స్టేషన్ ఘన్‌పూర్ మండలం విశ్వనాథపురానికి చెందిన దివ్యాంగ క్రీడాకారిణి మాచర్ల కృష్ణవేణి జిల్లా కలెక్టరేట్ షేక్ రిజ్వాన్ బాషాను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె మాట్లాడుతూ జార్ఖండ్‌లోని రాంఛీ స్టేడియంలో ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగే జాతీయ దివ్యాంగుల ప్యారా త్రో బాల్ క్రీడాపోటీలకు తాను ఎంపికైనట్లు తెలిపారు. కృష్ణవేణి ప్రస్తుతం జిల్లా సంక్షేమశాఖ కార్యాలయంలో అకౌంటెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషాతో కృష్ణవేణి

చిన్నారులకు పోషకాహారాన్ని అందించాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 4 : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని చిన్నారులకు అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. సోమవారం మండలంలోని నక్కవానిగూడెం, రామచంద్రాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కవిత మాట్లాడుతూ పిల్లలు, తల్లులు ఆరోగ్యంగా ఉండేందుకు బాలామృతం అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేశ్, హెచ్‌ఎం బాల మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, కనకమ్మ, పెరుమళ్ల సునీత పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మిత్రుల చేయూత

కొడకండ్ల, సెప్టెంబర్ 9 : మండల కేంద్రానికి చెందిన తాటిపాముల ఉమకు ఇద్దరు కుమారులుగా కాగా, పెద్ద కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో టెన్త్ 1995–96 బ్యాచ్‌కు చెందిన ఉమ స్నేహితులు, పూర్వ విద్యార్థులు రూ.30 వేలు సేకరించి ఆదివారం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దామెర నవీన్, మద్దెబోయిన లింగయ్య, నర్మెట శ్రీనివాస్, ముత్యం వెంకటసోములు, నాగరబోయిన సాయిలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

నేడు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కడియం సమీక్ష

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 9 : డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నిట్ నుంచి జయంత్‌బాబుకు డాక్టరేట్

జనగామ రూరల్, సెప్టెంబర్ 9 : జనగామ మండలం పెంబర్తికి చెందిన చీ టూరు లక్ష్మి, అబ్బయ్య దంపతుల కుమారుడు జయంత్‌బాబుకు ప్రతిష్టాత్మకమైన వరంగల్‌లోని నిట్ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ ఆర్ పద్మావతి మార్గదర్శకత్వంలో పరిశోధన చేసి సమర్పించిన గ్రంథానికి డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా పద్మావతి మాట్లాడుతూ క్వాంటమ్ కంప్యూటరింగ్ అభివృద్ధి చెందుతున్న తరుణంలో సెక్యూరిటీ సిస్టమ్స్, గణిత ప్రమాణాల కోడింగ్, డీకోడింగ్ భవిష్యత్‌లో సులభం అవుతుందన్నారు. క్వాంటమ్ కంప్యూటర్ డీకోడింగ్ చేయలేని కొత్త తరహా సెక్యూరిటి సిస్టమ్ రూపొందించే పరిశోధన కంప్యూటర్ సైన్స్ విభాగంలో విప్లవాత్మక మార్పునకు దోహద పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ తన విజయానికి కుటుంబ సభ్యులు, స్నేహితులు, విద్యారంగ నిపుణులు సహకారం ఉందన్నారు.

ప్రొఫెసర్ పద్మావతి నుంచి డాక్టరేట్ అందుకుంటున్న జయంత్‌బాబు

బందగీ స్తూపానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు, కళాకారులు

సాయుధ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి : సీపీఎం

దేవరుప్పుల, సెప్టెంబర్ 9: భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సాయుధ పోరాట పక్షోత్సవాల్లో భాగంగా కామారెడ్డిగూడెంలోని అమరుడు షేక్ బందగీ, కడవెండిలోని దొడ్డి కొమురయ్య, నీర్మాలలోని కాసం కృష్ణమూర్తి స్తూపాల వద్ద సోమవారం ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేశ్‌తో కలిసి ఆయన నివాళులర్పించారు. కనకారెడ్డి మాట్లాడుతూ సాయుధ పోరాట చరిత్రను మతోన్మాదులు వక్రీకరిస్తూ ప్రయోజనం పొందాలని చూస్తున్నారని విమర్శించారు. అమరుల త్యాగాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుంచు విజేందర్, ఇంటి వెంకట్‌రెడ్డి, కాసర్ల యాదిరెడ్డి , గొడిశాల రాములు, గద్దం రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, వెంకట్‌రెడ్డి, ఉప్పలయ్య పాల్గొన్నారు


ఉచిత కంటి ఆపరేషన్‌కు వెళ్తున్న పేషెంట్లు

లింగంపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 4 : ఎల్‌వీ ప్రసాద్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలంలోని లింగంపల్లిలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. బీఆర్‌ఎస్వీ నాయకులు కుందేన బాలరాజు మాట్లాడుతూ గ్రామంలో వంద మందికి కంటి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. కంటి ఆపరేషన్లు అవసరమైన 20 మందిని గుర్తించి సిద్దిపేటలోని దవాఖానకు పంపినట్లు ఆయన వివరించారు.